APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | బుధవారం 26 ఆగస్టు 2026 | సంపుటి : 1 | సంచిక : 58 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

# గ్రేట్ గ్రీన్ వాల్‌లో తాటి వనాలు

- 55 లక్షల గింజలు నాటడమే లక్ష్యం
- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- 5,499 హెక్టార్లలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యమన్న డిప్యూటీ సీఎం పవన్
- ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయి



**అమరావతి**

సుదీర్ఘ తీర ప్రాంతాలకు సహజ రక్షణ కవచం కోసం చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో భాగంగా తాటి వనాలు పెంచే ప్రక్రియ మొదలైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో 55 లక్షల తాటి గింజలను నాటుతున్నట్లు చెప్పారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో లక్షా 65 వేల తాటి గింజలు నాటినట్లు తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు పని చేస్తాయని అన్నారు. తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉంచడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుందని వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ - మిగతా3లో



## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

- ఎస్ఐఆర్ నిర్వహించడానికి ధైర్యం, ఓటర్ల సహకారం అవసరం
- ఈసీఐ జ్ఞానేశ్ కుమార్
- ఎస్ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఈసీకి ధైర్యం ఉండాలని వెల్లడి
- అందుకు ప్రజల నుంచి సహకారం కూడా అవసరమని అభిప్రాయం
- ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది

# క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఏపీ

- ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది: నారా లోకేశ్
- సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన లోకేశ్
- పెట్టుబడులతో ఏపీకి వచ్చే వారికి సింగిల్ విండోలో అనుమతులు ఇస్తామని భరోసా
- 1,325 మెగావాట్ల సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు లోకేశ్ శంకుస్థాపన




**అమరావతి**

క్లీన్ ఎనర్జీలో సౌదీ అరేబియాలా ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెరలో 1,325 మెగావాట్ల సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం సుజ్లాన్ ఎస్?-144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్?ను ప్రారంభించారు. రూ. 10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. క్లీన్ ఎనర్జీలో 2019 - 24 మధ్యలో కేవలం 6 మెగావాట్ల సామర్థ్యమే అదనంగా ఏర్పాటు చేస్తే చంద్రబాబు నాయకత్వంలో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఏడాదిలోనే 4.2 గిగావాట్ల - మిగతా3లో



# జూడాల సమ్మె విరమణ

- రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- జూడాల సమ్మెపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ
- సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన జూడాల సంఘం
- తమ డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థన
- సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన జూడాల సంఘం

**అమరావతి**

జూనియర్ డాక్టర్ల సమ్మెపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సమ్మె విరమిస్తున్నట్లు ఏపీ జూడాల సంఘం ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టుకు నివేదించింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని జూడాల సంఘం అభ్యర్థించింది. దీంతో రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు హైకోర్టుకు జూడాల సంఘం నివేదించింది. స్టయిపెండ్‌ను 30 శాతం పెంపు. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచకూడదు. వైద్యశాఖలో - మిగతా3లో

# 'అఖండ గోదావరి' పేరుతో పుష్కరాలు



- నిర్వహణ ఏర్పాట్లపై సీఎం సమీక్ష
- గోదావరి పుష్కరాల నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.4,026 కోట్లతో 4,932 పనులు చేస్తున్నామన్న సీఎం
- 8 నుంచి 10 కోట్ల మంది భక్తులకు భారీ ఏర్పాట్లు.. ఏఐతో రద్దీ నియంత్రణ

**అమరావతి**

వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలను రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మికత, సంస్కృతి, పర్యాటకాన్ని మేళవిస్తూ ప్రపంచస్థాయి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భక్తులకు పవిత్రత, పారిశుద్ధ్యం, భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు 'అఖండ గోదావరి' పేరుతో పుష్కరాల - మిగతా3లో



## ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

- 'దేశీయ సంస్థలకే డీఆర్‌డీఓ క్షిపణి టెక్నాలజీ'
- రాజ్‌నాథ్ సింగ్ కీలక నిర్ణయం
- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం



## కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

- మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ
- కులగణనపై ప్రధాని మోదీకి ఖర్గే, రాహుల్ సంయుక్త లేఖ
- కులగణనలో తెలంగాణ, బిహార్ పద్ధతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- రెండు రాష్ట్రాల్లో కులగణనలో అనుసరించిన విధానం స్పష్టంగా ఉందన్న ఖర్గే, రాహుల్



## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

- ప్రతి భారతీయుడు గర్వపడాలి: ప్రధాని మోదీ.. 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

# దుర్గంకు ఎనర్జి "సుజ్లాన్"!

.....రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

.....రూ.10వేల కోట్ల పెట్టుబడి, 1,325 మెగావాట్ల సామర్థ్యం

.....4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ

....సుజ్లాన్ ఎస్ 144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను ప్రారంభించిన....విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.

.... పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, అలిమినేని సురేంద్రబాబు,








**రాయదుర్గం: ఆగస్టు 25 సీమ వార్త**

పవన విద్యుత్ రంగంలో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామం వద్ద సుజ్లాన్ 1,325 మెగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయా పవన విద్యుత్ ప్రాజెక్టులు రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో నెలకొల్పనున్నారు. ఇందులో భాగంగా సుజ్లాన్ ఎా144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడితో సుజ్లాన్ సంస్థ ఏర్పాటుచేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముందుగా కణేకల్లు మండలం హులికెరకు చేరుకున్న మంత్రి లోకేష్ కు సుజ్లాన్ కంపెనీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. - మిగతా3లో







## కాటేసిన పేదరికం.....

## ఉరి తాళ్ళకు 5 మంది బలి..!!

శ్రీశైలంలో సామూహిక ఉరి తాళ్ళకు బలహీన బత్తలపల్లి వాసులు.

వడ్డెర అన్నదాన సత్రంలో... పల్లపు సుధాకర్, మల్లేశ్వరి, శ్రీదేవి, ఆదిలక్ష్మి, మనీ లు ఉరి వేసుకుని ఆత్మహత్య.

ఆటోలో 28న శ్రీశైలం వెళ్లారు, రూమ్ నెంబర్ 11 లో దిగారు.

ఆర్థిక ఇబ్బందులే కారణంగా తెలుస్తోంది... శ్రీశైలం డిఎస్పి రామాంజి నాయక్.







**ధర్మవరం ఆగస్టు 25 సీమ వార్త** శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఐదుగురు ఉరి వేసుకుని మృతి.శ్రీశైల క్షేత్రంలో వడ్డెర ప్రైవేట్ అన్నదాన సత్రంలో ఒకే కుటుంబ సభ్యులు ఐదు మంది ఊరివేసుకొని - మిగతా3లో

## 'స్థానికం'లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు ఖాయం..!!

రాష్ట్ర బీసీ సంక్షేమం శాఖ మంత్రి సవిత

న్యాయ పోరాటానికి కూటమి ప్రభుత్వం సిద్ధం

బీసీ రిజర్వేషన్ల అమలుతో జగన్ లో గుబులు

బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

5 ఏళ్ల పాలనలో బీసీలను అణగదొక్కారు

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కుదింపుతో 16,800 పదవులకు బీసీలు దూరం

జగన్ ధన దాహానికి బీసీలు బలి...ఆనాడు బీసీల సంక్షేమం ఎందుకు రాలేదు..?

స్థానిక ఎన్నికల కోసమే జగన్ మొసలి కన్నీరు.

వెనుకబడిన కులాలను అక్కున చేర్చుకున్న సీఎం చంద్రబాబు

సామాజిక, రాజకీయ గుర్తింపునకు ప్రాధాన్యం : మంత్రి సవిత

రొద్దం మండలం కొగిరలో ఇంటింటికీ తెలుగుదేశం

రోడ్డు ప్రమాదంలో మృతిచెందని టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ. 5లక్షల చెక్ అందజేత











**రొద్దం ఆగస్టు 25**

'బీసీల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు... మీ అయిదేళ్ల పాలనలో బీసీలను అణగదొక్కారు. ఇదేంటని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి జైల్లో బంధించారు... బీసీ బిడ్డను పెట్రోల్ పోసి తగులబెట్టారు... అక్రమ సంపాదనకు, అవినీతికి బీసీలను పావులుగా చేసుకున్నారు... చివరికి బీసీ బిడ్డలు చదువుకోవడం ఇష్టం లేక అయిదేళ్లలో బీసీ హాస్టళ్లను, గురుకులాలను గాలి కొదిలేశారు... ఆనాడు బీసీల సంక్షేమం ఎందుకు గుర్తుకు రాలేదా..?'అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రశ్నించారు. బీసీలను రాజకీయంగా జగన్ దెబ్బతీస్తే... వెనుబడిన వర్గాలను సీఎం చంద్రబాబునాయుడు అక్కున చేర్చుకున్నారన్నారు. బీసీలకు ఒకవైపు సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే, రాజకీయంగా వారి ఉన్నతికి పదవులు కేటాయిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని, ఇందుకోసం న్యాయ పోరాటం చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. రొద్దం మండలం - మిగతా3లో

## డీజేలకు దూరంగా వినాయక నిమజ్జనం చేసుకోండి

సంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం చేస్తే పోలీసులు తరఫున మొదటి బహుమతి పదివేలు

ఈ ఏడాది గణేష్ పండుగ సోమందేపల్లి ఆదర్శంగా నిలవాలి

ఎస్ఐ సుధాకర్ యాదవ్





**సోమందేపల్లి ఆగస్టు 25, తెలుగు స్వరం** ఈ ఏడాది వినాయక చవితి పండుగ నిమజ్జనం డీజేలకు దూరంగా ఉండి, సాంప్రదాయ పద్ధతిలో మేళతాళాల మధ్య వినాయక నిమజ్జనం జరుపుకోవాలని ఎస్సై సుధాకర్ యాదవ్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పెనుకొండ బిజెపి నాయకులు వేదవ్యాస్ స్వామి లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఓపి వినాయక విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. డీజేలు కాకుండా సాంప్రదాయ పద్ధతిలో భక్తితో, మేళతాళాల మధ్య నిమజ్జనం చేసిన మొదటి శ్రీ, ద్వితీయ బహుమతులను పోలీస్ వారి తరఫున రూ.పదివేలు, రూ. ఐదువేలను బహుమతిగా అందజేస్తున్నట్లు తెలిపారు. మండపాల వద్ద తార్పాల్ పట్టలను ఏర్పాటు చేసుకుని విద్యుత్ లైన్మెన్ ల ద్వారానే విద్యుత్ సరఫరా తీసుకోవాలన్నారు. సోమవారం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి బుధవారం నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఈసారి సోమందేపల్లి వినాయక నిమజ్జనం పలుపువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు. సోమందేపల్లి లో ఏర్పాటు చేసే ప్రతి వినాయక మండపానికి తన వంతుగా పది కాసాయి జెండాలను పంపిణీ చేస్తానని బిజెపి నాయకులు వేదవ్యాస్ స్వామి తెలిపారు.

## కేతగాని చెరువులో హెల్త్ క్యాంప్ కు అనూహ్య స్పందన



**సోమందేపల్లి ఆగస్టు 25, తెలుగు స్వరం** మండలం లోని కేతగనిచెరువు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద మండల బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన హెల్త్ క్యాంప్ కు అనూహ్య స్పందన వచ్చింది. తిరుపతి లోని రమాదేవి మల్టీస్పెసియాలిటీ ఆసుపత్రి వైద్యాధికారులు చికిత్సలు నిర్వహించారు. కేతగని చెరువు, సుద్ధగుంటపల్లి, నడింపల్లి, చాలకూరు నుంచి దాదాపు 120 మందికి మోకాళ్ళ నొప్పులు, యురాలజి, గ్యాస్ట్రిక్ తదితర చికిత్స లు నిర్వహించగా 20 మందిని ఆపరేషన్ ల కోసం ఆసుపత్రికి రెఫెర్ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టప్ప, గ్రామస్థులు తెలిపారు.

## బంధ విముక్తి చేసి.... బడిబాట పట్టించి.

....పాలసముద్రం హై స్కూల్ టీం చొరవతో ఆ విద్యార్థులకు సరస్వతీ కటాక్షం.



**గోరంట్ల ఆగస్టు 25** . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలసముద్రం లో మంగళవారం బెల్లాల చెరువుకు సంబంధించిన విద్యార్థులు అక్షిత, హర్ష వీణ, విగ్నేష్ లు గత కొద్ది రోజుల నుంచి పాఠశాలకు హాజరు కాలేదని, ఆర తీస్తే తండ్రికి మతిస్థిమితం లేక ఆ విద్యార్థుల ను పాఠశాలకు పంపించకుండా ఇంటిలోనే బంధించి గత నాలుగు రోజుల నుంచి బయటకు పంపకపోవటానికి గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయం విద్యార్థినుల తాతనారప్ప పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామానుజులు కి విన్నవించడం జరిగింది. వెంటనే ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు బసెట్టి ప్రమద, రాధా రమణ,సునీత, ఈశ్వరప్ప మొదలగువారు బెల్లాల చెరువుకు వెళ్లి వారి తండ్రిని కలిసి పరిస్థితిని సమీక్షించడం జరిగింది తండ్రికి విద్యార్థినులకు స్వేచ్ఛ ఇవ్వాలని చదువుకోవడానికి అవకాశం కల్పించాలని ఈ విధంగా ఇంటిలో బంధించడం తగదని ప్రధానోపాధ్యాయుడు హెచ్చరించడం జరిగింది పిల్లలను పాఠశాలకు పంపనిచో పోలీసు వారికి ఫిర్యాదు చేసి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని విద్యార్థుల తండ్రి అయిన నరసింహులును హెచ్చరించడం జరిగింది గ్రామస్తులను ఊరి పెద్దలను సమావేశపరచి విద్యార్థులకు ఏదైనా రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకోవడానికి అవకాశం కల్పించడం జరుగు తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా దానికి బాధ్యత నేను వహిస్తానని పిల్లలను చదువుకోవడానికి గ్రామస్తులుగా వారు సహకరించాలని కోరుకోవడం జరిగింది దీనికి గ్రామస్తులందరూ సహకరిస్తామని తమ సమ్మతిని తెలియజే యడం జరిగింది ఆఖరుగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యా యులు విద్యార్థులు తండ్రిని హెచ్చరించి ఇకనుంచి క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తెలియజేయడం జరిగింది దానికి తండ్రి నరసింహులు సమ్మతిని వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది అవసరమైతే విద్యార్థులను సమీప కస్తూరిబా పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## జిల్లా తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత.

....హెచ్ఎల్సీ, హంద్రీనీవా నీటి లభ్యతపై అధికారులతో.... ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నత స్థాయి సమీక్ష.

.....ఎల్.నినో నేపథ్యంలో జిల్లాలో రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, మిరప సాగు చేయవద్దు.

.....రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పన్నులు, మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.



**అనంతపురము,** సూపర్ ఎల్.నినో వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో రైతులు వరి, మిరప సాగు చేయవద్దని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పన్నులు, మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.కనేకల్ మండలం నల్లంపల్లిలో మంగళవారం సాయంత్రం సూపర్ ఎల్.నినో వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో తాగునీటి అవసరాలు మరియు ప్రస్తుత నీటి నిల్వలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, హెచ్.ఎన్.ఎస్.ఎస్, హెచ్.ఎల్.సి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు అత్యవసర ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి కూలంకషంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రికి అధికారులు వివరిస్తూ తుంగభద్ర డ్యామ్ నుండి 16 టీఎంసీల నీరు కేటాయించడం జరిగిందని, తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఆవిరి నష్టాల కారణంగా జిల్లా వరకు చేరేసరికి సరాసరి 9 నుంచి 10 టీఎంసీల నీరు అందుతుందని తెలిపారు. అలాగే హెచ్ఎన్ఎస్ఎస్ నుండి కేటాయించిన 4 టిఎంసీల నీటి మోతాదు తక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల దృష్ట్యా ప్రజల తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.తాగునీటి అవసరాలు తీరిన తర్వాత ఏమైనా స్వల్పంగా నీరు మిగిలితే, కనీసం జొన్న, మొక్కజొన్న, కంది వంటి ఆరుతడి పంటలకు అందించే వీలుందా అనే అంశంపై అధికారులతో మంత్రి చర్చించడం జరిగింది. ప్రస్తుతం సాగునీటి విడుదలపై అధికారులు నిస్సహాయత వ్యక్తం చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎల్.నినో నేపథ్యంలో జిల్లాలో రైతులు వరి, మిరప సాగు చేయరాదన్నారు. తుంగభద్ర నుంచి వస్తున్న నీరు ప్రస్తుతం జిల్లా తాగునీటి అవసరాలకు సరిపోతోందని, హంద్రీ-నీవా నుంచి తాగునీటిని డ్రింకింగ్ వాటర్ కేటాయింపులకు అనుసంధానించడం, అప్పర్ రీచ్‌లో రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా తాగునీటి సమస్య తీర్చవచ్చని తెలిపారు. నిన్న సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా పడటంతో హంద్రీనీవా ద్వారా నీటి కేటాయింపులపై తుది నిర్ణయం అధికారులు తీసుకోలేకపోయారని తెలిపారు. బోర్డు సమావేశం అనంతరం దీనిపై స్పష్టత రానుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత నీటి ఎద్దడి దృష్ట్యా రైతులు వరి, మిరప వంటి అధిక నీటి వినియోగ పంటలు వేయవద్దని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని ఆరుతడి లేదా ఇతర ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు.రాబోయే రెండు మూడు రోజుల్లో 'ఈ-పంట' ఆధారంగా క్షేత్రస్థాయిలో బోర్‌వెల్ ఆధారిత పంటల సాగు ఎంత ఉందో, బోర్‌వెల్ సౌకర్యం లేని సాగు భూములు ఎన్నో స్పష్టమైన డేటా సేకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు, ప్రజలకు నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.నీటి లభ్యత మరియు విడుదలపై రైతులకు ఖచ్చితమైన సమాచారం చేరవేసేందుకు వాట్సాప్ గ్రూప్‌లు, రైతు సంఘాలు, మరియు గ్రామ స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖల ద్వారా నిరంతరం కమ్యూనికేట్ చేయాలని మంత్రి ఆదేశించడం జరిగింది. సమగ్ర ప్రణాళికతో పూర్తిస్థాయి అభ్యాసం (ఖఎర్‌తీఖఖ్) సిద్ధం చేసిన పిమ్మట, అధికారులతో చర్చించి తదుపరి నిర్ణయాలను వెల్లడిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ రాజగోపాల్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాటేసిన పేదరికం.....
# ఉరి తాళ్ళకు 5 మంది బలి..!!

-మొదటిపేజీ తరువాయి

ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన మంగళవారం నాడు వెలుగు చూసింది. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన కుటుంబం. గతనెల 28న ఓ ఆటోలో వచ్చి వడ్డెర సత్రంలో రూమ్ 11ను తీసుకోవడం జరిగింది. అప్పటినుండి ప్రతిరోజు సత్రంలో భోజనానికి రావడం బయట తిరగడం ఆలయానికి వెళ్లి రావడం చేయడం జరిగింది.అయితే గత మూడు రోజులుగా రూమ్ నుండి ఎవరు బయటకు రాకపోవడం పైగా దుర్వాసన రావడంతో సత్రం నిర్వాహకులు కిటికీలోనుంచి చూడగా ఉరివేసుకున్న దృశ్యాలు చూసి కంగుతిన్నారు. వెంటనే సత్రం నిర్వాహకులు శ్రీశైలం పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.సమాచారం అందుకున్న ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్ లో ముగ్గురు మహిళలు,మెయిన్ రూమ్ లో ఫ్యాన్ కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతి చెందిన మృతుల వివరాలు ఇలా ఉన్నాయి సుధాకర్(36),గోగుల ఆదిలక్ష్మి(50),మల్లేశ్వరి (45),శ్రీదేవి (33), మణికంఠ(15)గా గుర్తించడం జరిగింది. ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ముగ్గురు అక్కలలో ఇద్దరు అక్కలకు పెళ్లిళ్లు అయిన భర్తలు వదిలేయడం, ఒక అక్కకు పెళ్లి చేయకపోవడం తీవ్ర అప్పులు కావడంతో ఓ అక్క కొడుకుతో సహా మొత్తం 5 మంది శ్రీశైలం వచ్చి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ద్వారా సమాచారం తెలుస్తుంది. విషయం తెలుసుకున్న శ్రీశైల దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు,ఈవో ఎం. శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్న సత్రంలోని రూమును పరిశీలించారు. మృతుల వివరాలను డీఎస్పీ రామాంజి నాయక్ తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఈవో,చైర్మన్ సంయుక్తంగా మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రంలో ఒకే కుటుంబం ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు.వడ్డేరా సత్రం నిర్వాహకులు కూడా 48 గంటలకు మించి రూమ్ ఇవ్వకూడదని రూల్స్ ఉన్న ఎలా ఇచ్చారని ఈవో,చైర్మన్ మండిపడ్డారు. సత్రం నిర్వాహకులకు కూడా దేవస్థానం నిబంధనల ప్రకారం నోటీసు ఇస్తామని క్షేత్రంలోని మిగతా సత్రాల వారు కూడా రూల్స్ తప్పనిసరిగా పాటించాలని కోరుతున్నామని ఈవో,చైర్మన్ అన్నారు. అనంతరం డీఎస్పీ రామంజి నాయక్ మాట్లాడుతూ ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు. మృతి చెందినవారికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను వారి బంధువులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. మృతి చెందడానికి గల కారణాలను కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడి పరుస్తామని డిఎస్పి తెలిపారు.

# 7 నుంచి అసెంబ్లీ

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల సమయంలో ఈ సమావేశాలు నిర్వహించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తొలి రోజు సమావేశం అనంతరం స్పీకర్ నేతృత్వంలో జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో ఉభయ సభలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం పలు కీలక బిల్లులు, విధానపరమైన నిర్ణయాలను సభ ముందు ఉంచే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, ప్రజా సమస్యలు, హామీల అమలు, భూముల వివాదంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్న రిజిస్ట్రేషన్ల చట్టంలోని వివాదాస్పద 22 ఏ నిషేధిత భూముల అంశంపై చర్చ జరుగుతుందా అని ఆసక్తి నెలకొంది. రైతులకు ప్రాజెక్టుల నుంచి సాగునీటిని సకాలంలో విడుదల చేయకపోవడం, కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసినవి ఆరోపణలేనని నిలదీసేందుకు కేటీఆర్, హరీష్ రావు టీం ప్లాన్ చేయనుంది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, పాలిటెక్నిక్ కాలేజీల సమస్యలు, సభలో నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల విదేశాలకు వెళ్లగా యూకే పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, అమెరికా పర్యటనకు మాత్రం కొర్రీలు పెట్టడాన్ని తప్పుపట్టారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. విద్య, క్రీడా రంగాలకు సంబంధించి పెట్టుబడులు, అంతర్జాతీయ సహకారం ఆకర్షించడమే లక్ష్యంగా విదేశీ పర్యటన కోసం విదేశాంగ శాఖకు ముందే పూర్తి వివరాలు సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చినప్పటికీ, దురదృష్టవశాత్తూ అమెరికా పర్యటనకు మాత్రం నిరాకరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలు, రోడ్ షోలకు సులభంగా అనుమతులు ఇచ్చి, తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "కేంద్రం భౌతికంగా నన్ను అడ్డుకోగలదు, కానీ నా ఆలోచనలను, తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షలను కాదనలేదు" అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తన వ్యక్తిగత అవమానం కాదని, 4 కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర వైఖరిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు తీవ్రంగా ఖండించారని గుర్తుచేశారు.రైజింగ్ తెలంగాణ 2047 ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా పెట్టుకుంటే, కేంద్రంలోని బీజేపీ నేతలు విచక్షణ మరిచిపోయి ఈ అధికారిక పర్యటనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ విభేదాలు ఎలా ఉన్నా, రెండు ప్రభుత్వాలు మరియు ప్రజాప్రతినిధుల మధ్య ఫెడరల్ సత్సంబంధాలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## ప్రజా విశ్వాసమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది..

**క్షేత్రస్థాయిలో పోలీసింగ్ బలోపేతమే లక్ష్యం:**

**ఎస్పీ డా. శబరీష్,**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కిట్‌లను, రికార్డులను, వివిధ గదులను, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. రిసెప్షన్‌ను సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, స్టేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందితో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి విధి నిర్వహణ, ఎదురవుతున్న డ్యూటీ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనతో స్వేచ్ఛగా పంచుకోవచ్చని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిబ్బందికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా రొటీన్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన రికార్డులు, అఆ ఈతిశ్రీవబ (అజీబవ ఆతిజీతీతివబ), దర్యాప్తు పత్రాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల పెండెన్సీ, రికార్డుల నిర్వహణ, అఉబొలో వివరాల నమోదు, అప్‌డేషన్ తదితర అంశాలను సమీక్షించారు. ప్రతి కేసు దర్యాప్తులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలను సేకరించి, శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ూఎ రాజుతో కేసుల దర్యాప్తు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల అప్‌డేషన్, అఉబొ నిర్వహణ, ఎఖూల పనితీరు తదితర అంశాలపై ఎస్పీ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించి, ప్రతి కేసుకు సంబంధించిన రిపోర్టులు, రికార్డులు, అఆ ఈతిశ్రీవబను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎఖూల పనితీరుపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి ఎఖూ తనకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారానికి కనీసం ఒకసారి గ్రామాలను తప్పనిసరిగా సందర్శించి, ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరియు భద్రతా భావన కలిగించే విధంగా పనిచేయాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, గుడుంబా మరియు ఇతర అక్రమ మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. గుడుంబా తయారీ, అక్రమ విక్రయాలు, రవాణాపై నిరంతరం దాడులు నిర్వహిస్తూ కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టాలని, అక్రమ మద్యం తయారీ కేంద్రాలను

## దుర్గంకు ఎనర్జీ "సుజ్లాన్"..!!

-మొదటిపేజీ తరువాయి

అనంతరం సుజ్లాన్ 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులకు శంకుస్థాపనతో పాటు సుజ్లాన్ ఎ144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ను మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఏవీని మంత్రి వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించారు. సుజ్లాన్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విండ్ టర్బైన్ పై సంతకం చేశారు. సుజ్లాన్ సంస్థ ప్రస్తుతం 1,700కు పైగా మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా అవతరించింది. 2030 నాటికి 5వేల మెగావాట్ల అదనపు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపన లక్ష్యంగా సుజ్లాన్ సంస్థ ప్రణాళికలు రూపొందించి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది..ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జీ.లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్ రంజిత్ సిన్హా అభయ్ సిన్హా పర్మార్, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.కమలాకర బాబు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.

## 'స్థానికం'లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు ఖాయం..!!

-మొదటిపేజీ తరువాయి

కొగిర గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, పెనుకొండ నియోజక వర్గంలో 85 శాతం మేర ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని, తమ నాయకులకు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలుకుతున్నారని ఆమె ఆనందం వ్యక్తంచేశారు.

**బీసీల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదు**

నా బీసీలంటూ అధికారంలోకి వచ్చిన జగన్ బడుగు, బలహీన వర్గాల వారిని తన అయిదేళ్ల పాలనలో అణగదొక్కారని మంత్రి సవిత మండిపడ్డారు. సంక్షేమం, స్వయం ఉపాధి పథకాలు నిలిపేసి ఆర్థికంగా నిలదొక్కుకోకుండా అడ్డుకున్నారన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి, బీసీలను రాజకీయంగా దెబ్బతీశారన్నారు. దీనివల్ల బీసీలు 16,800 పదవులకు దూరమయ్యాయని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీ బిడ్డలు చదువుకోవడం ఇష్టం లేక బీసీ హాస్టళ్లను, గురుకులాలను గాలికొదిలేశారన్నారు. ఇదేంటని ప్రశ్నించిన బీసీ నాయకులను అక్రమ కేసులు బనాయించి, జైల్లో నిర్బంధించారన్నారు. చివరికి బీసీలకు రక్షణ లేకుండా చేశారన్నారు. బీసీ బిడ్డపై పెట్రోల్ పోసి తగులబెట్టారన్నారు. వైసీపీ హయాంలో బీసీల జీవితం నరకప్రాయం మారిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండడంతో, బీసీలపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత జగన్ లేదని మంత్రిసవిత స్పష్టం చేశారు.

**జగన్ అవినీతికి బీసీలు బలి**

జగన్ అవినీతి, అక్రమార్జనకు వైసీపీకి చెందిన బీసీ నాయకులు బలైపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. బీసీ నాయకులకు పదవులు ఆశ చూపి, వారిని అక్రమ మద్యం తయారీ, మద్యం రవాణా, ఇసుక అక్రమ తవ్వకాలు ఇలాంటి కేసులు వారిని పావులుగా చేశారన్నారు. జగన్ ధన దాహానికి ఆయా కేసుల్లో బీసీలు ఇరుక్కోవడం బాధాకరమని మంత్రి సవిత అన్నారు. బీసీల మేలు కోరే సీఎం చంద్రబాబునాయుడు వారి రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు.

**34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం...**

స్థానిక సంస్థల్లో బీసీలకు మొట్టమొదటి సారిగా అన్న ఎన్టీఆర్ 27 శాతం మేర రిజర్వేషన్లు కల్పించారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారన్నారు. 2013లో జరిగిన ఎన్నికల్లో ఆ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయన్నారు. 2021లో బీసీ రిజర్వేషన్లను జగన్ 24 శాతానికి కుదించారన్నారు. దీనివల్ల బీసీలకు 16,800 పదవులకు దూరమయ్యారన్నారు. బీసీల సంక్షేమం కోరే సీఎం చంద్రబాబునాయుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని నిర్ణయించారన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామన్నారు. అంతకుముందు కొగిర గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన టీడీపీ కార్యకర్త ఆంజనేయుల కుటుంబానికి మంత్రి సవిత పరామర్శించారు. రూ.5 లక్షల జీవిత బీమా చెక్ ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. టీడీపీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమమే మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఆయన ముందు చూపుతో అమలుచేసిన రూ.5 లక్షల జీవిత బీమా కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబాలకు ఆసరాగా ఉంటోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసురు ముందు ప్రాణం తీసిందా.

లిక్కర్ మానేద్దామని అడవి పసురు తాగితే ఆయువు ఆవిరి.

అనుమానాస్పద స్థితిలో కర్ణాటక వాసి మృతి.



**గోరంట్ల** . పసురు ముందు తాగిన దాదాపు గంట ఎవరిలోనే నిండు ప్రాణాలు బలహీన సంఘటన పలు అనుమానాలకు దారితీస్తోంది, మద్యం అలవాటును మానుకుందామని అందుకోసం ఓ అటవీ ప్రాంత గ్రామంలో పసురు ముందు తెలిసి కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చి పసురు ముందు తాగిన కొద్దిసేపట్లోనే ఆ వ్యక్తి మృతి చెందిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో కర్ణాటక రాష్ట్రంలోని పేరేసంద్ర ప్రాంతంలో ని బాజేపల్లి గ్రామానికి చెందిన సతీష్ (40 ) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకెళితే మృతునితోపాటు మృతిని స్వగ్రామ సమీప ప్రాంతాలకు చెందిన తిప్పన రామిరెడ్డి మంజు అనే వ్యక్తులు మృతునితో కలిసి బాగేపల్లి కూరగాయల మార్కెట్లో వ్యాపారం ముగించుకొని మంగళవారం ఉదయం గోరంట్ల మండలంలోని అడవి గంగిరెడ్డిపల్లి ప్రాంతానికి వచ్చి ఓ గ్రామంలో ఓ వ్యక్తి ద్వారా మద్యం మానేసేందుకు మృతునితోపాటు మరో ముగ్గురు కలసి అందరూ పసురుమందు తాగి అక్కడ నుంచి ఆటోలో గోరంట్లవైపు బయలుదేరారు. అయితే అక్కడి నుంచి ఆటోలో బయలుదేరిన దాదాపు 5 కిలోమీటర్ల దూరం రాగానే మృతుడు సతీష్ ఒక్కసారిగా స్పృహ లేకుండా పడిపోయాడని చూస్తే చనిపోయాడని మాకు ఇంతే తెలుసని వెంట ఉన్నవాళ్లు సూచిస్తున్నారు. మృతున్ని హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అతను ఇప్పటికే చనిపోయి ఉన్నాడని డాక్టర్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న గోరంట్ల సీఐ బోయ శేఖర్, ఎస్ఐ రాము, ఎస్సై నిర్మల తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని వివరాలను నమోదు చేసుకున్నారు. మృతుడు సతీష్ మరణం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల దర్యాప్తులో అతని మరణాన్ని గల వాస్తవ విషయాలు తెలియాల్సి ఉంది.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల** : జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మంగళవారం తన నివాసంలో నేత్రదాన అవగాహనా పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం యొక్క ప్రాముఖ్యత, సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరంపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా నేత్రదాన అవగాహనా పోస్టర్లను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ మహోన్నత దాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, మరణానంతరం కూడా ఒక వ్యక్తి ఇద్దరు అంధులకు చూపును అందించే అవకాశం నేత్రదానం ద్వారా లభిస్తుందని అన్నారు. నేత్రదానం అనేది అత్యంత గొప్ప మానవతా సేవ అని, సమాజంలో ప్రతి కుటుంబం నేత్రదానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అంధత్వం నివారణలో నేత్రదానం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలు మూఢనమ్మకాలను విడిచిపెట్టి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా నిర్వహించడం ద్వారా మరింత మంది నేత్రదాతలు ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మునిసిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేత్రదానం ద్వారా అంధులకు కొత్త జీవితాన్ని అందించవచ్చని, ప్రతి కుటుంబం ఈ విషయంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని



సూచించారు. ప్రజల్లో చైతన్యం పెంచేందుకు యువత, స్వచ్ఛంద సంస్థలు మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, కుటుంబంలో ఎవరైనా మరణించిన వెంటనే 9966509364 నంబర్‌కు సమాచారం అందిస్తే సేవాసమితి ప్రతినిధులు పార్థివ దేహం వద్దకే చేరుకుని ఉచితంగా కార్నియాలను సేకరిస్తారని తెలిపారు. మరణించిన 4 నుంచి 6 గంటల లోపు కార్నియాలను సేకరించడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును అందించే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సేవాసమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం నేత్రదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వందలాది కుటుంబాలను సంప్రదించి నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ద్వారా సేకరించిన కార్నియాలను ప్రముఖ నేత్ర ఆసుపత్రులకు పంపించి అంధులకు చూపును అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రచారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నేత్రదానంపై సానుకూల నిర్ణయం తీసుకుని మరణానంతరం నేత్రదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు,సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, మహేష్,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్,నేత్రదాన స్వచ్ఛంద కార్యకర్తలు, సామాజిక సేవకులు పాల్గొని నేత్రదానంపై అవగాహన కల్పించే పోస్టర్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమం ముగింపులో నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి - యూ.టీ.ఎఫ్ డిమాండ్

**ధర్మవరం** : విద్యా హక్కు చట్టం సెక్షన్ 23(1) ను సవరించి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు చేయాలని యూ.టీ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్ రద్దుపై యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారీ పోరాటాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి నందు యూటీఎఫ్ ధర్మవరం డివిజన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా యుటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారిని ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులను టెట్ పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ వారి యొక్క బోధనపై ప్రభావం చూపేలా చేయడం సరికాదని తెలిపారు. అందువల్ల విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) ని సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను రద్దుచేసే విధంగా తమిళనాడు ప్రభుత్వం చేసిన విధంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని డిమాండ్ చేశారు.ఒకవేళ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయాలని అనుకుంటే ప్రభుత్వం నిన్న విడుదల చేసిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్లో ఉపాధ్యాయులందరికీ పాస్ మార్కులు 40 శాతము కి తగ్గింపు చేయాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టు వారిగా పరీక్షలు నిర్వహించే విధంగా సిలబస్ లో మార్పు చేయాలని, అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులను




దృష్టిలో ఉంచుకొని టెట్ పరీక్షను ఆన్లైన్లో కాకుండా ఆఫ్ లైన్ విధానంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్నారాయణ రెడ్డి, ధర్మవరం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింక హరికృష్ణ, హెచ్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, రాంప్రసాద్, వెంకట కిషోర్, రఫీ అహమ్మద్, రవి శేఖర్, సాయి గణేష్,

## ధర్మవరం యువతకు ఉద్యోగాల పండుగ

**సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా**

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వెల్లడి**

**ధర్మవరం రూరల్** : ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా తేదీలో మార్పు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా ఆగస్టు 28వ తేదీన నిర్వహించాల్సిన ఈ మెగా జాబ్ మేళాను సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సంస్కృతి సేవా సమితి సహకారంతో నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళా ధర్మవరం యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందించే వేదికగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 100కు పైగా ప్రముఖ జాతీయ కంపెనీలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లోని కంపెనీలు తమకు అవసరమైన సిబ్బంది ఎంపిక కోసం అభ్యర్థులకు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగం కోసం యువత కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కంపెనీలనే ధర్మవరం యువత వద్దకు తీసుకురావడం ఈ మెగా జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంతో పాటు సమీప ప్రాంతాల నుంచి అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 8వ తేదీన ఉదయం 9 గంటలకు ధర్మవరం--బత్తలపల్లి రోడ్డులోని సి ఎన్ బి ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు



హరీష్ బాబు వెల్లడించారు. అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, అవసరమైన ఇతర పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నైపుణ్యం పోర్టల్ ద్వారా లేదా పోస్టర్‌లో అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు సంప్రదించండి: 8688466361, 9390176421, 9966682246, సంప్రదించాలన్నారు.

## నేతన్న నేస్తం 25 వేలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి

**ఏపీ చేనేత కార్మిక సంఘం డిమాండ్**



**ధర్మవరం** : నేతన్న నేస్తం పథకములో ఇంకను రాని అర్హులైన చేనేత కార్మికులకు ప్రభుత్వం వెంటనే 25వేల రూపాయలు విడుదల చేయాలని చేనేత నాయకులు జింక చలపతి, సిపిఐ నాయకులు మధు, కార్యదర్శి రవి, రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు భుజంగం తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను కదిరి గేటు నేతన్న విగ్రహం వద్ద విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల ఫలితంగా కార్పొరేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున సాంప్రదాయ చేతి వృత్తులలో సేవా రంగాలలో ప్రవేశించడం వల్ల చేతి వృత్తిదారుల జీవనం మరింత దుర్భరంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెం.187 ప్రకారం ఒక్కో కుటుంబానికి 25000 అయితే 51.952 మందికి 129.88 కోట్ల రూపాయలు అవుతుంది అని తెలిపారు. 2019-20 అఖిలభారత చేనేత గణన ప్రకారం రాష్ట్రంలో 1.2 లక్షల మందికి పైగా చేనేత కార్మికులు ఉన్నారు అని, 7 తేదీ జాతీయ చేనేత దినోత్సవం రోజు జీవో ఆర్ టి నెం.44 ప్రకారం 7.90 కోట్లు చేనేత కుటుంబాలకు ఇచ్చారు అని తెలిపారు. ఆగస్ట్ 20 లోపు కార్మికులందరికీ ఇచ్చేస్తామని చేనేత మంత్రి గారు హామీ ఇచ్చినా అమలకు నోచుకోలేదు అని దుయ్యబట్టారు. చేనేత కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కాక తప్పదు 28వ తేదీ ఉదయం 10.30.కి. గంటల నుండి ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరుగుతున్నది అని తెలిపారు. చేనేత మిత్రులు కార్మికులు 25000 ఇంకా రాని ధర్మవరంలో చేనేత కార్మికులు అందరూ హాజరు కావలసిందిగా వారు పిలుపునిచ్చారు. చేనేత కార్మికులందరికీ ఒకేసారి 25000 బ్యాంకు ఖాతాల్లోకి వేయాలి అని, నేతన్నలకు ఎగ్గొట్టిన 2024-25 రెండు సంవత్సరాలు మొత్తం కూడా ప్రభుత్వం ఇవ్వాలి ఇవ్వాలి అని, కుల కార్పొరేషన్ల ద్వారా వికేంద్రీకరణ కాకుండా హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ ద్వారా ఇవ్వాలి అని, చేనేత కార్మికుల డేటా బేస్ ను ఆన్ లైన్ లో బహిరంగపరచాలి అన్ని డిమాండ్ చేశారు. అనుబంధ చేనేత కార్మికులకు వస్త్ర తయారీలో భాగస్వామ్యం అవుతున్న కార్మికులందరికీ 25 వేలు ఇవ్వాలి అని,టెక్స్ టైల్ పాలసీ 2024-29 లో చేనేత రంగానికి ప్రత్యేక చాప్టర్ బడ్జెట్ కేటాయించాలి అని, జీవో.29.2019 యాక్ట్ అమలు చేయాలి అని, ఫుల్ మిక్స్ హాట్ మిక్స్ నేస్తున్న పవర్లూమ్ కార్మికులకు కూలీలు తగ్గిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీ శ్రీనివాసులు సీనియర్ నాయకులు, భుజంగం ఇతర చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని కలిసిన పట్టణ కన్వీనర్

**మడకశిర** విజయవాడ లోని తాడేపల్లి కార్యాలయంలో ఇంచార్జ్ ఈరలక్కప్ప



ఆధ్వర్యంలో ఎస్. ఆర్. సి. పి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పట్టణ కన్వీనర్ ఓం కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జగన్మోహన్ రెడ్డి కన్వీనర్లకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గట్టిగా పోరాడి వైకాపా నాయకులను గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా ఏకగ్రీవలకు తావివ్వకూడదని ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు పోరాడి తమ నాయకులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసినట్లు పట్టణ కన్వీనర్ ఓం కుమార్ తెలిపారు.

## ఫిజియోథెరపీ క్యాంపు విజయవంతం

**డాక్టర్ సత్య నిర్ధారన్**

**ధర్మవరం** : పట్టణంలోని 37 వార్డు నందు 25 మంది వయోవృద్ధులకు వారి మోకాళ్ళ సమస్యల ఉపశమనం కోసం ఫిజియోథెరపీ కార్యక్రమం విజయవంతం అయిందని డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి వి రాజు, లాయర్ సుమలత, పట్టణ బిజెపి అధ్యక్షుడు జింక చంద్రశేఖర్, తదితరులు



పాల్గొన్నారు. వార్డ్ సచివాలయం ఏఎన్ఎంఎల్ ద్వారా ఫిజియోథెరపీ చేయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఫిజియోథెరపిస్ట్ నజీమా, మసాజ్ నిపుణురాలు హారిక ఉచిత సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం గొడుగు వారి సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగింది. మున్ముందు పట్టణంలోని అన్ని వార్డులలో ఫిజియోతెరపీ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మోకాళ్ళ బాధితుల సంక్షేమ సమితి అధ్యక్షులు పుచ్చ గింజల మల్లికార్జున మాట్లాడుతూ రెండవసారి ఏర్పాటు చేసే ఫిజియోథెరపీ క్యాంపులో ఆర్థోపెడిక్ విభాగం ఇతర విభాగాల వైద్య సేవలను వయోవృద్ధులకు అందజేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమణారెడ్డి, బాలాజీ నాయక్, విశ్వనాథ్, ఓబులేష్, దంపట్ల చెర్లపల్లి మాజీ సర్పంచ్ వెంగముని తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881